వక్రసంధులు ౼ స్కంధముల క్రిందిభాగములు.
జంఘులు ౼ వక్రసంధుల క్రిందిభాగములు.
మండరములు ౼ వక్రసంధులకును జంఘులకును మధ్యభాగములు.
కళలు ౼ జంఘుల వెలుపలిభాగములు.
కూర్చములు ౼ జంఘుల క్రిందిభాగములు.
కిణములు ౼ కూర్చములమధ్యమునందున్న కాయలు.
కుష్ఠికలు ౼ కూర్చముల క్రిందిభాగములు.
ఖురములు ౼ కుష్ఠికల క్రిందిభాగములు అనఁగా డెక్కలు.
నఖశిఖలు ౼ ఖురాగ్రభాగములు.
మండూకులు ౼ డెక్కల మధ్యభాగములు.
పార్ష్ణులు ౼ మడమలు.

---

## దశాక్షేత్రవిభాగప్రకరణము.

దశాక్షేత్రవిభాగమనఁగా దశావిభాగంబును క్షేత్రవిభాగంబును.

౧ దశావిభాగము—అశ్వములకు పరమాయుః ప్రమాణమైన ౩౨ సంవత్సరములలో పదియవభాగమైన ౩ సంవత్సరముల ౩ నెలల ౧౨ దినములు ఒక్కదశ. ఇట్టి దశలు పది.

౨ క్షేత్రవిభాగము—క్షేత్రములనఁగా శరీరభాగములు. అవియును దశలవలె దశసంఖ్యకలవి. అవి యెవ్వియెన్నను. ౧ శిరస్సు మొదలుగా ఓష్ఠములవఱకుఁ గలది ప్రథమక్షేత్రము. ౨ ప్రపానము మొదలుగా స్కం

యశ్వములనన్నిటినియుద్ధమందు నశింపఁజేయును.

౧ నేవన్యావర్తి=అపానముక్రింద నున్న పల్లమందు సుడిగలది. అధిపతికి పీడను జేయును.

౨ కుక్ష్యావర్తి=కుక్షులయందు సుడులుగలది. అధిపతికి ఆగ్రసి జేయును.

౨ పార్శ్వావర్తి=కటములకు వెనుకను సుడులుగలది. అధిపతికి యుద్ధమరణమును జేయును.

౨ జాన్వావర్తి=మోకాళ్లమీద సుళ్లుగలది. ఈగుఱ్ఱము శాలయందుండెనేని అధిపతిని రోగపీడను శత్రుబాధను రాజ్యభ్రష్టత్వమును బొందించును. ఎక్కినచో శోకానలదగ్ధదహని జేయును.

౨ జానుపృష్ఠావర్తి=మోకాళ్లవెనుక సుడులు గలది. అధిపతిని సంతానముతోఁగూడ నశింపఁజేయును.

౨ జానుపార్శ్వావర్తి=మోకాళ్ల పార్శ్వములయందు సుడులుగలది. అధిపతియున్నను నశింపఁజేయును.

౨ మందరావర్తి=జానువుల వెలపలిభాగములయందు సుడులుకలది. అధిపతిని సంతానముతోఁగూడ నశింపఁజేయును.

౮ జంఘావర్తి=పిక్కలయందు సుడుల్లు గలది. అధిపతికి యుద్ధమరణమును జేయును.

౮ కళావర్తి=పిక్కల క్రిందిభాగములయందు సుడులు గలది. అధిపతి కులక్షయమును జేయును.

౮ కూర్చావర్తి=కళల క్రిందిభాగములయందు సుడులు గలది. అధిపతికి యుద్ధమరణమును జేయును.

ధిపతికి యుద్ధమరణమును జేయును-

౧ కకుదావర్తః=మూపురమందు సుడిగలది. అధిపతికి సౌఖ్యనాశమును జేయును-

౧ ఆసనావర్తః=రౌతుకూర్చుండెడి స్థలమందు సుడిగలది- అధిపతికి మరణమును జేయును-

౧ శ్రీకావర్తః=వెనుపూసయందు సుడిగలది- అధిపతికి యుద్ధమరణమును జేయును-

౧ జఘనావర్తః=వెన్నుపూసయొక్క వెనకభాగమందు సుడిగలది- అధిపతికి యుద్ధమరణమును జేయును-

౨ పుచ్ఛావర్తః=వాలమూలపార్శ్వములయందు సుడులుగలది- అధిపతికి పరదారనిమిత్తకమయిన నాశమును సంభవింపజేయును.

౧ గుదావర్తః=తోక క్రిందిభాగములయందు సుడిగలది- ఉదరరోగమును జేయును-

౨ స్థూరావర్తః=వక్రసక్థుల క్రిందిభాగములయందు సుడులుగలది- అధిపతితోఁగూడ శత్రువులచేత వధింపఁబడును-

౨ బీజావర్తః=అండములయందు సుడులుగలది- అధిపతికి పుత్రశోకమును జేయును-

౨ కోశావర్తః=మేహనమందు సుడులుగలది- అధిపతికి కాయక్లేశమును పుత్రనాశముఁ జేయును-

౨ భాసలావర్తః=గుదపార్శ్వభాగములయందు సుడులుగలది- అధిపతికి కీడును జేయును-

౨ స్ఫిగావర్తః=తొడలయందు సుడులుగలది- అధిపతికి యుద్ధమరణమును జేయును-

రాక్షససత్వములు ౬౹-

౧ రాక్షససత్వము = అధికాహారమును నిద్రాళుత్వ
మును కోపస్వభావమును కలది.

౧ అసురసత్వము = గర్వమును శౌర్యమును రౌ
ద్రత్వమును కలది.

౧ పిశాచసత్వము = ఆహారశక్తియును భయమును అ
శుచిత్వమును కలది.

౧ పితృసత్వము = ఆహార బాహుళ్యమును దుర్బల
త్వమును దుస్స్వభావమును కలది.

౧ సర్పసత్వము = కోపస్వభావమును చంచలత్వము
ను భయమును కలది.

౧ పక్షిసత్వము = అధికాహారమును అశుచిత్వము
ను చంచలత్వమును భయమును కలది-

ఈ౹రూ౬ును మధ్యములు ౭౦-

తామససత్వములు ము౹డు.

౧ పశుసత్వము = ఆకలియును జడత్వమును అల
సత్వమును బలుపును. కలది.

౧ మత్స్యసత్వము = భయశీలత్వమును సంతతా
హారత్వమును జలప్రియత్వమును కలది.

౧ వృక్షసత్వము = జడత్వమును చింతాస్వభావము
ను నిద్రాళుత్వమును అలసత్వమును కలది.

ఈమూడును అధమములు.

సత్వప్రకరణముసమాప్తము.

౧ కృష్ణము = నలుపు.

౨ హారితము = పసుపు గలిసిన తెలుపు.

౩ శుక్లము = తెలుపు.

౪ శ్యావము = గాఢశ్యామము.

౫ మాణిక = ఈనవన్నె.

౬ శంఖము = చంద్రాకృతి.

౭ ఉలూఖలము = గాడిబడుట.

౮ చలనము = ఊగుట.

౯ పతనము = పడుట.

ఈ నవ వ్యంజనములకు జరిగెడి క్రమము:— మొదటిది కృష్ణవ్యంజనము మునిపండ్లయందు పుట్టిన మొదలు ఒక్క సంవత్సరము. అదే నడిమి రెండు పండ్లయందును పుట్టిన మొదలు మఱియొక సంవత్సరము. అట్లే కడపటి రెండు పండ్లయందుగా పుట్టిన మొదలు మఱియొక సంవత్సరము. ఈ ప్రకారముగా వ్యంజన మొక్కొక్కదానికి మూడు సంవత్సరములు జరుగును. ఈ ప్రకారము మిగిలిన వ్యంజనములకును జరుగును. ఇట్లు వ్యంజనమొక్కొక్కదానికి మూడు సం॥ చొ॥ వ్యంజనములు తొమ్మిదింటికి సంవత్సరములు ఇరువదియేడు, ఇవియును మొదటి అయిదు సంవత్సరములును కూడితే ముప్పది రెండు సంవత్సరము లగును. ఇట్లు అశ్వముల వయస్సును నిర్ణయింపవలెను.

అశ్వములకుండు లక్షణములెన్నియును నలుబది అందు ౧౨, మీదట చెప్పబడిన వ్యంజనములను అశ్వినీ యొక్క దంతములు. అందు మీది వరుసను ఆయా క్రిందివరుసను నమలుటు.

దంష్ట్రాంకరములు అనఁగా కోరలు నాలుగు-
హనుజములు అనఁగా నవిలెడిపండ్లు ఇరువది యెనిమిదియును-
వయః పరిమాణ ప్రకరణము
సమాప్తము

మహాదోష ప్రకరణము-

దంతదోషములు-

౧ అసితదంతి=నల్లనిపండ్లు కలది- సంపన్నాశనము చేయును-

౨ విషమదంతి=పంక్తి చక్కగా నుండక లోపలికి యైనను వెలుపలికి యైనను ఒరిగిన పండ్లు కలది- పుత్ర శోకమును చేయును-

౩ శుక్తదంతి=చిప్పలవంటి పండ్లు గలది- అధిపతిని క్షుత్పిపాసలచేత బాధలు పొందఁ జేయును-

౪ హీనదంతి=నలుబది దంతములకు తక్కువయైన దంతములు గలది- అధిపతిని సంతాన హీనునిగా నశింపఁ జేయును- మిత్రభయమును శత్రువృద్ధిని చేయునని కొందఱందురు.

౫ అధికదంతి=నలుబది దంతములకన్న నెక్కుడు దంతములు కలది- ప్రజలతో విభుని గూడ జనులనిదు చూచి నశించును-

౬ పుష్పపళ్ళు గలది సంపన్నాశమును చేయును-

౭ కరాళదంతి=క్రింది పండ్లు పెద్దవయినను మీది పండ్లు పెద్దవయినను పొడవు గల దంతము గలది- కులక్షయమును చేయును.

